# ఉపనిషద్ రత్నావళి



కళానిధి సత్యనారాయణ మూర్తి

శ్రీ వేద భారతి

# విషయ సూచిక


**సంపాదకీయం** ii

**ప్రమోదము** vi

**పీఠిక** xi

**తొలిపలుకు** xvi

1. నిత్యనూతన సారస్వతం xvi
2. జీవిత పరమార్థం xvii
3. విజ్ఞాన వివేకాల మేళవింపు xvii
4. ఉపనిషత్తులు – శాస్త్ర విజ్ఞానం – హేతువాదం xviii
5. ఆర్ష సంస్కృతి xix
6. కుటుంబ వ్యవస్థ xxi
7. పెను సవాళ్ళు xxii
8. భారతీయ చింతనపై వివక్ష xxiv
9. సరళమైన భాషలో మౌలిక విషయాలు xxv
10. ధన్యవాదములు xxvii

**1. ఉపోద్ఘాతం** 1

i. హిందూ మతం 1

ii. హిందూమతం – భారతీయ తత్త్వశాస్త్రం 2

iii. ప్రాచీన భారతదేశం 3

iv. భారతీయ చింతన – జీవనవిధానం 4

v. శాస్త్ర పరిజ్ఞానం 5

vi. ధర్మశాస్త్రాలు 6

vii. వేదాలు 8

viii. వేదాలు ఎప్పుడు పుట్టాయి? 9

ix. వేదమంటే ఏమిటి? 9

x. గురుముఖంగానే నేర్వాలి 10

xi. వేద విభజన 11

xii. వేదాలలో ఏముంది? 12
xiii. వేదపఠనం 14
xiv. భాష్యాలు 15
xv. స్మృతి సాహిత్యం 15
xvi. మన కర్తవ్యం 17

**2. ఉపనిషత్తులు - స్వభావ స్వరూపాలు** 19
i. ప్రవేశిక 19
ii. స్వభావ స్వరూపాలు 21
iii. జీవుడే కేంద్రబిందువు 22
iv. వీటి ప్రయోజనమేమిటి? 24
v. అపారమైన సారస్వతం 27
vi. కొన్ని ప్రధానాంశాలు 28

**I. ఈశావాస్యోపనిషత్తు** 31
1. బ్రహ్మం విశ్వవ్యాప్తం 32
2. లోభం గర్హించదగింది 33
3. గృహస్థ ధర్మం 34
4. ఆత్మతత్వం 36
5. విశ్వమానవ సౌభ్రాతృత్వం 38
6. ఆత్మ అనిర్వచనీయం 41
7. కర్మోపాసనల సముచ్చయము 42
8. జ్ఞాన భక్తి మార్గముల సముచ్చయము 45
9. సముచ్చయ ప్రయోజన మేమిటి? 48
10. సూర్యదేవునికి తుది ప్రార్థన 50
11. అగ్నిస్తుతి 52
12. మరణం - పునర్జన్మ 54
13. మరణం ఎలా సంభవిస్తుంది? 57
14. జన్మరాహిత్యం 59

15. శరణాగతి 60

## II. కేనోపనిషత్తు 61

1. అవతారిక 62
2. ప్రధానమైన ప్రశ్న 63
3. సమాధానం 65
4. 'ఆత్మ' సాక్షి మాత్రమే 66
5. ఆత్మ ఇంద్రియ వేద్యం కాదు 66
6. బ్రహ్మజ్ఞానము 69
7. బ్రహ్మంతో తాదాత్మ్యం చెందడమే బ్రహ్మజ్ఞానం 70
8. సాధనే ఏకైక మార్గం 72
9. ఆత్మ చైతన్య స్వరూపం 74
10. ఇప్పుడే ఇక్కడే ! 74
11. అందమైన ఒక కథ 75
12. బ్రహ్మమునకు స్వరూపం ఉందా? 78

## III. ముండకోపనిషత్తు 81

1. అవతారిక 82
2. అంగిరసుడు - శౌనకుడు 82
3. శౌనకుని ప్రశ్న 83
4. అపరావిద్య - పరావిద్య 84
5. బ్రహ్మము 87
6. మూలకారణం 88
7. ప్రకృతి 89
8. కొన్ని అభ్యంతరాలు - సమాధానాలు 89
9. సృష్టి క్రమం 91
10. కర్మనిష్ఠ - జ్ఞాననిష్ఠ 92
11. యజ్ఞ ప్రక్రియ 92
12. యజ్ఞఫలాలు 94

13. వేదంలోని క్రమం 95
14. గురు ప్రశంస 97
15. సత్యస్య సత్యం 98
16. స్వయంజ్యోతి 99
17. ప్రకృతి 100
18. సృష్టి 100
19. విరాట్ పురుషుడు 102
20. పంచాగ్ని విద్య 102
21. బ్రహ్మవిద్య 104
22. ధ్యాన ప్రాశస్త్యం 105
23. బ్రహ్మము సర్వజ్ఞుడు, సర్వ నియామకుడు 106
24. కర్మ రాహిత్యం 107
25. కర్మల అనుభవం 108
26. ఆత్మ 109
27. సాధనక్రమం 110
28. రెండు పక్షులు 110
29. ఆత్మావలోకనం 112
30. సత్యమేవ జయతే ! 113
31. బ్రహ్మజ్ఞానం 114
32. జీవాత్మ – పరమాత్మ 115
33. ఆత్మజ్ఞానం – ఉత్తమ గురువు 115
34. ఉపనిషత్తుల ప్రాముఖ్యం 117
35. ప్రతిబంధకాలు 118
36. సన్న్యాసం అంటే ఏమిటి? 119
37. ముక్తి 120
38. అర్హులైన వారికే బ్రహ్మవిద్య 120

**IV. ప్రశ్నోపనిషత్తు** 122

1. అవతారిక 122
2. పిప్పలాదుడు 123
3. మొదటి ప్రశ్న 124

4. పిప్పలాదుడి సమాధానం 125
5. మూర్తము - అమూర్తము 127
6. సూర్యుడు పోషకుడు, జ్ఞానప్రదాత 128
7. భారతీయ కాలమానం 129
8. రెండవ ప్రశ్న 131
9. పిప్పలాదుని సమాధానం 132
10. ముఖ్యప్రాణం 133
11. ప్రజాపతే సృష్టికర్త 134
12. ప్రాణస్తుతి 135
13. మూడవ ప్రశ్న 137
14. పిప్పలాదుని సమాధానం 138
15. పరమాత్మ ఛాయే ప్రాణం 138
16. శరీరంలోకి ప్రాణప్రవేశం 139
17. ముఖ్యప్రాణ విభజన 140
18. ప్రాణం 140
19. సమానం 140
20. అపానం 141
21. వ్యానం 141
22. ఉదానం 142
23. ఈ వాయువుల నిజస్వరూపం 142
24. పునర్జన్మ 143
25. నాల్గవ ప్రశ్న 144
26. ప్రశ్నల సారాంశం 146
27. నిద్రావస్థ 147
28. ప్రాణం సర్వావస్థలలోను పనిచేస్తుంది 149
29. స్వప్నావస్థ 150
30. సుషుప్తి 151
31. శరీర తత్త్వాలు 151
32. శరీర వ్యాపారం 153
33. అయిదవ ప్రశ్న 154
34. ప్రణవోపాసన 155

35. ఆరవ ప్రశ్న 157
36. పదునారు కళలు 159

**V. తైత్తిరీయోపనిషత్తు** 162

**1. అవతారిక** 163

**2. శీక్షావల్లి** 163

i. గురుశిష్య అనుబంధం 163
ii. అధ్యయనం, అధ్యాపనం 166
iii. వ్యాహృత్యుపాసనము 167
iv. బ్రహ్మోపాసనము 168
v. విశ్వంలోని అయిదు స్వభావాలు 169
vi. జీవన విధానము 170
vii. త్రిశంకు మహర్షి ప్రకటన 171
viii. స్నాతకోపన్యాసము 172

**3. బ్రహ్మానందవల్లి** 175

i. బ్రహ్మం 176
ii. సృష్టిక్రమం 177
iii. పంచకోశాలు 178
iv బ్రహ్మం నుండే విశ్వావిర్భావం 181
v. బ్రహ్మము యొక్క అస్తిత్వం 181
vi. కొన్ని న్యాయమైన సంశయాలు 183
vii. బ్రహ్మము యొక్క లక్షణాలు 183
viii. బ్రహ్మమే సత్ పదార్థం 185
ix. బ్రహ్మజ్ఞాని భయరహితుడౌతాడు 187
x. బ్రహ్మము సర్వోన్నతుడు 189
xi. ఆనందంలో తరతమభేదాలు 189
xii. దేవతల వివరాలు 191
xiii. ఆనందమయకోశం చేరుట 193
xiv. కొన్ని వివరణలు 194
xv. యతో వాచో నివర్తంతే ? 196

**4. భృగువల్లి** 197

i. అవతారిక 197

ii. భృగువుకు వరుణుని ఉపదేశం 197

iii. వరుణుని ఉపదేశసారం 200

iv. ఎక్కడ నుండీ సృష్టి ? 202

v. భృగువు అధ్యవసాయం 204

vi. అన్న ప్రశంస 206

vii. హరిత విప్లవం 207

viii. అతిథిదేవోభవ 208

ix. బ్రహ్మోపాసన 209

x. ఉపసంహారం 210

VI. **ఛాందోగ్యోపనిషత్తు** 212

1. ప్రవేశిక 212

2. జానశ్రుతి – రైక్వుడు 213

3. జానశ్రుతి రైక్వుని సందర్శనం 214

4. సంవర్గవిద్య 215

5. సత్యకాముడు 218

6. ఎవరు గొప్ప 220

7. శ్వేతకేతు 221

8. ఏకమేవ అద్వితీయం 225

9. బహు స్యాం ప్రజాయేతి 227

10. అన్నం, జలం, తేజస్సు 228

11. తత్త్వమసి 229

12. మార్గనిర్దేశకుడు గురువే 230

13. నారదుడు – సనత్కుమారుడు 231

14. హృదయ కుహరంలోనే ఆత్మ 234

15. ప్రజాపతి, ఇంద్రుడు, విరోచనుడు 235

16. గురుకుల వాసం 237

17. శరీరం – ఆత్మ 238

18. దేహాత్మాభిమానం 240
19. ఇంద్రుడి పున: ప్రవేశం 242
20. స్వప్న శరీరం ఆత్మకాదు 243
21. సందేహంతో మళ్ళీ ఇంద్రుడు 245
22. మూడవసారి ఇంద్రుడు 246

VII. **ఐతరేయోపనిషత్తు** 249
1. అవతారిక 250
2. సృష్టికి పూర్వం 251
3. ఆత్మ 251
4. ఉన్నది ఒక్కటే ఆత్మ 253
5. పరమాత్మ ఆలోచన 255
6. సృష్టిక్రమం 256
7. విరాట్ పురుషుడు 258
8. లోకపాలుడు 261
9. సామాన్య జీవజాలం 261
10. మానవశరీరం 262
11. ఆహారం 265
12. శరీర వ్యాపారం 267
13. అవస్థాత్రయంలో పరమాత్మ 268
14. ఉత్పత్తిక్రమం 271
15. మూడు జన్మలు 273
16. వామదేవుడు 274
17. ఏ ఆత్మను ఉపాసించాలి? 275
18. కర్తాత్మ 276
19. ప్రజ్ఞానం బ్రహ్మ 276
20. మహాకావ్యాలు 278
21. ప్రజ్ఞానమే సృష్టికర్త 279
22. హిరణ్యగర్భుడు 279

23. విరాట్ పురుషుడు 280
24. బ్రహ్మము తటస్థుడు 281
25. సంగ్రహం 282

VIII. **కఠోపనిషత్తు** 283
1. ఉపోద్ఘాతం 283
ప్రథమాధ్యాయం – ప్రథమ వల్లి
2. విశ్వజిత్ యాగం 284
3. నచికేతుడు – యముడు 284
4. చివరకు మిగిలేది? 285
ప్రథమాధ్యాయం – ద్వితీయ వల్లి
5. శ్రేయోమార్గం, ప్రేయోమార్గం 287
6. ఆత్మ 289
7. నైతిక విలువలు 293
ప్రథమాధ్యాయం – తృతీయ వల్లి
8. రెండు ఆత్మలు 294
9. కర్మోపాసన 296
10. శరీరం ఒక రథంలాంటిది 297
11. బుద్ధి పాత్ర నిర్ణయాత్మకం 300
12. స్థూలం – సూక్ష్మం 301
13. ఆత్మను పొందడం ఎలా? 304
14. నివృత్తి మార్గం 305
15. ఆత్మ సూక్ష్మాతి సూక్ష్మమైనది 306
16. ఈ జ్ఞానం ఉత్కృష్టమైనది 307
ద్వితీయ అధ్యాయం – ప్రథమ వల్లి
17. వివేకవంతుడు 308
18. జీవాత్మ 309
19. హిరణ్యగర్భుడు 311
20. ఏకమేవ అద్వితీయం 313

21. ధూమ రహితమైన జ్యోతి 314
ద్వితీయ అధ్యాయం - ద్వితీయ వల్లి
22. ఆత్మే ప్రభువు 315
23. పునర్జన్మ 317
24. లోపల, బయట ఉండేది పరమాత్మే 319
25. పరమాత్మ స్వయం ప్రకాశకుడు 320
ద్వితీయ అధ్యాయం - తృతీయ వల్లి
26. సంసారవృక్షం 321
27. సర్వ నియామకుడు 323
28. ఇక్కడే, ఇప్పుడే 324
29. ఆత్మ ఉత్కృష్టమైనది 324
30. నిరాకార బ్రహ్మం 325
31. యోగం 325
32. ధృఢమైన విశ్వాసం ముఖ్యం 327
33. కోరికలను జయిస్తేనే అమృతత్వం 328

IX. **బృహదారణ్యకోపనిషత్తు** 330
1. ప్రవేశిక 330
2. యాజ్ఞవల్క్యుడు 332
3. అసతోమా సద్గమయ 333
4. వ్యక్తం, అవ్యక్తం 334
5. అహం బ్రహ్మోస్మి 335
6. సత్యం ధర్మం రెండూ ఒకటే 336
7. ప్రపంచం అంటే ఏమిటి 337
8. గార్గ్యుడు - అజాతశత్రువు 337
9. అజాత శత్రువు ఉపదేశం 339
10. సత్యస్య సత్యం 340
11. జనకుని యజ్ఞం 342
12. ఉషస్తుడి ప్రశ్న 343

13. కహోలుడి ప్రశ్న 345
14. గార్గి ప్రవేశం 347
15. ఉద్దాలకుడి ప్రశ్న 350
16. గార్గి పున:ప్రవేశం 353
17. అక్షర బ్రహ్మం 354
18. విదగ్ధుడు (శాకల్య బ్రాహ్మణం) 358
19. యాజ్ఞవల్క్యుడి ఆత్మబోధ 360
20. బ్రహ్మము 361
21. ఆత్మజ్ఞానం 363
22. అవస్థాత్రయం 364
23. దేహాత్మల వివరణ 365
24. అభ్యంతరాలు 367
25. సమాధానాలు 368
26. ఆత్మ గురించి మరింత వివరణ 369
27. మృత్యువు – పునర్జన్మ 372
28. యాజ్ఞవల్క్యుడు – మైత్రేయి 376
29. పూర్వజన్మ జ్ఞానం 380
30. ప్రజాపతి సందేశం 382
31. ఉపనిషత్తులు – భక్తి 385

X. **మాండూక్యోపనిషత్** 389

1. ఉపోద్ఘాతము 389
2. ఓంకారం 391
3. అవస్థాత్రయం 391
4. అయమాత్మా బ్రహ్మ 392
5. జాగ్రదవస్థ 393
6. స్వప్నావస్థ 393
7. సుషుప్తి 394
8. అనుభవం జీవుడిదే 395

9. సృష్టికి కారణం 396
10. తురీయం 397
11. తురీయుడే ఓంకారం 398
12. మన ఋషిపుంగవులకు జేజేలు 399

XI. శ్వేతాశ్వతరోపనిషత్తు 400

మొదటి అధ్యాయం 400

1. ఉపోద్ఘాతము 400
2. పండిత సమావేశం 401
3. ఆధునిక శాస్త్ర విజ్ఞానం 402
4. పరిశీలించిన కొన్ని కారణాలు 403
5. ప్రకృతి–పరమాత్మ 404
6. బ్రహ్మచక్రం 405
7. విరాట్ స్వరూపం ఒక నదిలాంటిది 406
8. సాంఖ్యదర్శన ప్రభావం 406
9. అమృతత్వం 407
10. వ్యక్తం అవ్యక్తం 408
11. త్రిపుటి 409
12. సమ్యగ్దర్శనం 410
13. అంతర్యామి 410

రెండవ అధ్యాయం 412

14. సూర్యోపాసన 412
15. ఏకాగ్రతకు ప్రార్థన 412
16. అమృతస్య పుత్రా: 414
17. యోగమార్గం 415
18. కొన్ని నిదర్శనాలు 415
19. పరమాత్మకు నమోవాకాలు 417

మూడవ అధ్యాయం 418

20. జగన్నియామకుడు 418
21. భక్తి జ్ఞానమార్గాల సమన్వయం 419
22. పరమాత్మ సర్వవ్యాపకత్వం 420
23. పరమశివుడే భగవంతుడు 420
24. అంగుష్ఠమాత్ర: పురుష: 421

**నాల్గవ అధ్యాయం** 423

25. సర్వం పరమాత్మతత్త్వమే 423
26. రెండు పక్షులు 424
27. సృష్టికి మూలం బ్రహ్మమే 426
28. అధ్యవసాయం 427

**ఐదవ అధ్యాయం** 429

29. అవిద్య, విద్య 429
30. విశ్వానికి ఉత్పత్తి స్థానం పరమాత్మే 430
31. ఉపనిషత్తులలో నిక్షిప్తం 431
32. బ్రహ్మం సూక్ష్మాతి సూక్ష్మం 432
33. ఉద్ధరేదాత్మనాత్మానం 433

**ఆరవ అధ్యాయం** 434

34. మూలకారణం 434
35. నిష్కామకర్మ 435
36. ఊర్ధ్వమూలమధశ్శాఖం అశ్వత్థం 436
37. ఏకమేవ అద్వితీయం 438
38. అనశ్వరుడు, స్వయంజ్యోతి 439
39. సర్వజ్ఞుడు 440
40. కాలకారకుడు 441
41. క్షేత్ర క్షేత్రజ్ఞులు 442
42. శాశ్వత పాలకుడు 443
43. ఆయనే వారధి 443
44. శ్వేతాశ్వతర మహర్షికి నమోవాకాలు 444

# అయిదవ ముద్రణకు మున్నుడి

పాఠకులు చూపిన ఆదరాభిమానాల వల్ల ఈ ఉపనిషద్ రత్నావళి గ్రంథమాల అయిదవ ముద్రణకు కూడా అనతికాలంలోనే నోచుకోవడం ఎంతో ముదావహం. తైత్తిరీయోపనిషత్తును కొంచెం విస్తరిస్తే బాగుంటుందనీ, శ్వేతాశ్వతరోపనిషత్తును కూడా చేరిస్తే ఇంకా సమగ్రత చేకూరుతుందనీ కొందరు విజ్ఞులు సూచించారు. వారి సూచనల మేరకు రచయిత తైత్తిరీయోపనిషత్తును విస్తరించి తిరగ రాశారు. శ్వేతాశ్వతరోపనిషత్తును కూడా యథావకాశం వివరించారు. వీటిని పరిష్కరించి మూడవ ముద్రణలో చేర్చడం జరిగింది. దీనివల్ల సుమారు వంద పేజీలు పెరిగింది. తరువాత కఠోపనిషత్తు విస్తరించాలని, ఛాందోగ్యంలో రైక్వుడి కథను కూడా చేర్చాలని సూచనలు వచ్చాయి. వాటిననుసరించి రచయిత కఠోపనిషత్తును తిరగరాసి, ఛాందోగ్యాన్ని విస్తరించారు. దీని వల్ల నాల్గవ ముద్రణలో గ్రంథం మరొక యాభై పేజీలు పెరిగింది. అంతే కాకుండా ఈ అయిదవ ముద్రణలో మరికొన్ని ముఖ్యమైన మంత్రాలను కూడా చేర్చి గ్రంథానికి మరింత సమగ్రత చేకూర్చడమైనది. వీటి పర్యవసానంగా ముద్రణా వ్యయం పెరిగినప్పటికీ ఉపనిషద్ విజ్ఞాన ప్రచారమే ధ్యేయంగా అతి తక్కువ ధరకే ఈ గ్రంథాన్ని అందిస్తున్నాము.

గతంలో ఈ గ్రంథాన్ని నాలుగు సంపుటాలుగా అందించాము. కాని పాఠకుల సూచనల మేరకు ఇప్పుడు ఈ అయిదవ ముద్రణలో నాల్గింటిని కలిపి ఒకే సంపుటంగా ప్రచురిస్తున్నాము.

మొదటి నాలుగు ముద్రణలకు అందించిన ఆదరణకు పాఠక లోకానికి ధన్యవాదాలు తెలుపుకుంటూ, అదే ఆదరణను కొనసాగించమని ప్రార్థిస్తున్నాను.

డా॥ రేమెళ్ళ అవధానులు
సంపాదకుడు

హైదరాబాద్
జూన్ 2015

# సంపాదకీయం

1. "చదువులలో మర్మమెల్ల చదివితి తండ్రీ!" అని భక్తశిఖామణి ప్రహ్లాదుడు చెప్పింది– పూజ్యుడైన నారదమహర్షినుండి అనుభూతిపూర్వకంగా తాను నేర్చుకొనిన ఉపనిషత్తులలోని విషయాన్ని గురించి మాత్రమే.

2. "ఏది తెలిస్తే అన్నీ తెలుస్తాయో, ఆ తెలుసుకోవలసిన "విద్య" ఏది?" అని ఒక ముముక్షువు (శౌనకుడు) ప్రశ్నించినప్పుడు, దానికి సమాధానంగా మహర్షి (అంగిరసుడు) చెప్పింది – "పరావిద్య" అయిన ఉపనిషత్తులలోని విషయాన్ని గురించి మాత్రమే.

3. ప్రపంచ ప్రఖ్యాత ఆధునిక శాస్త్రవేత్తలు, నోబెల్ బహుమతి గ్రహీతలు అయిన ఐన్‌స్టీన్, ష్రోడింగర్ వంటి మహామేధావులు శాస్త్రీయ విషయాల కోసం అనేక పర్యాయాలు అధ్యయనం చేసింది – ఉపనిషత్తులు మాత్రమే.

4. జగద్గురువు శ్రీకృష్ణుడు అర్జునుడికి బోధిస్తూ విశ్వానికి భగవద్గీత ద్వారా అందించింది – ఉపనిషత్తులసారమే.

5. ఇంతటి ప్రాధాన్యతను పొందిన "అసలైన చదువు", అదే – ఉపనిషత్తులలోని విషయం, మనకు, మన పిల్లలకు అందుటలేదు. దానికి మనం చెప్పుకొనే కారణాలు అనేకం. అందులో కొన్ని –

   (i) మన సెక్యులర్ జాతీయ విద్యా విధానంలో దానికి స్థానం లేకపోవడం;

   (ii) "ఉపనిషత్తులు సంస్కృతంలో ఉన్నాయి. చదివి అర్థం చేసుకోవడం కష్టం" అనే దుష్ప్రచారం;

   (iii) "వాటిని చిన్న వయస్సు నుండే చదవనక్కర్లేదు. ఇవి విద్యార్థులకు, ఉద్యోగస్థులకు పనికిరావు; రిటైరు అయిన తర్వాత చూడవచ్చు" అనే నిర్లిప్తత;

   (iv) "ఈ లౌకిక పోటీ ప్రపంచంలో సంపాదన ద్వారా మాత్రమే మన జీవితాలు, కుటుంబాలు భద్రంగా ఉంటాయి. కావాలనుకుంటే, సంపాదించినదానిలో కొంత దానధర్మాలు చేస్తే సరిపోతుంది" అనే ధోరణి.

(v) "ఈ సంసారాన్ని గడపడానికే సమయం సరిపోవట్లేదు. ఇంకా వీటిని చదివే తీరిక ఎక్కడ ?" అంటూ సమయాభావాన్ని సాకుగా చూపించే మనస్తత్వం; మొదలైనవి ఇంకా ఎన్నో కారణాలు.

6. పైన పేర్కొన్న కారణాల్లో ఏ ఒక్కటీ సమర్థనీయం కాదు. మనకు ఇష్టమయిన దానికోసం ఏదైనా చేస్తాము, ఎంతైనా ఖర్చు పెడతాము, ఎంత సమయాన్నైనా కేటాయిస్తాము. కాని ఈ ఉపనిషత్తులను గురించి మనం ఏ మాత్రము దృష్టిపెట్టట్లేదు. దీనికి అసలు కారణం, – మనకు ఉపనిషత్తులను గురించి కొంచెం కూడా అవగాహన లేకపోవడమే. నేడు మన సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వం గురించి విద్యార్థులకు, యువతకు తెలిసే అవకాశాలు చాలా తగ్గిపోయాయి. నిజానికి, చాలా మంది పెద్దవారికి కూడా మన ఉపనిషత్తుల్లో ఏమి ఉందో తెలియదు.

7. "మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ" వంటి ఉపదేశాలు చిన్నప్పుడే నేర్పవలసిన విషయాలు. అంతేకాని రిటైరైన తరువాత కాదు.

8. అమూల్యమైన జ్ఞానాన్ని అందిస్తున్న ఉపనిషత్తులను అందరికీ అందుబాటులో ఉంచేట్లు చేయడానికి ఎందరో ప్రయత్నిస్తూనే ఉన్నారు. కొందరు మహానుభావులు భాష్యాలు వ్రాయగా, కొందరు వార్తికాలు వ్రాశారు. మరికొందరు ప్రతిపదార్థాలు, తాత్పర్యాలు వ్రాశారు. అవి ఆయా కాలాలకు తగిన విధంగా రచించబడుతున్నాయి. కాని కోట్లాది మంది జనానికి అవి ఇంకా జేరలేదు.

9. ఈ పరిస్థితులలో మన కర్తవ్యం –

– ఉపనిషత్తులను, ఉపనిషత్తులలోని కథలను స్థూలంగా చిన్నప్పుడే చదవాలి, చదివించాలి.

– జీవితపు విలువలను, పరమార్థాన్ని చిన్నప్పుడే తెలుసుకోవాలి, తెలియజేయాలి.

– ఉపనిషత్తులనుండి ప్రేరణనుపొంది సుఖసంతోషాలతో ఈ జీవితాన్ని గడుపుకోవాలి, తరువాతి జన్మరాహిత్య స్థితికి ఈ జన్మను సోపానంగా చేసుకోవాలి.

10. ఈ ఉపనిషత్తులలోని విశ్వవిజ్ఞాన రహస్యాలను, మనస్సుకు హత్తుకొనేలా, అతి సరళమైన భాషలో, చిన్నిచిన్ని పుస్తకాల రూపంలో, అందించవలసిన ఆవశ్యకతను గుర్తించడమైనది. అంతేగాక, ఆ సేవా కార్యక్రమంలో పాల్గోవాలని కూడా శ్రీ వేదభారతి ఎప్పటి నుండో ఎదురు చూస్తోంది.

11. శ్రీ వేదమాత యొక్క అనుగ్రహంతో శ్రీ కళానిధి సత్యనారాయణమూర్తి గారు (విశ్రాంత న్యాయశాఖ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము) పరిచయం అయ్యారు. వారు చక్కని అధ్యాత్మ భావనలతో పరిపుష్టమయిన సంస్కారవంతులు. ఇంతకు పూర్వము శ్రీ వేదభారతి ప్రచురించిన "హిందూ దేవాలయాలకు స్వతంత్ర ప్రతిపత్తి – దాని ఆవశ్యకత " అను పుస్తకానికి వారి రచనయే ఆధారము. ఆ పుస్తకం అతి సులభశైలిలో అందరికీ అందుబాటులో ఉండే భాషలో వ్రాయబడింది. ఆ గ్రంథాన్ని కొన్నివేలమంది అభిమానంతో ఆదరించారు.

12. అదే విధంగా, పది ఉపనిషత్తులలోని ప్రధాన విషయాలను కూడా, ప్రతివారికీ, ముఖ్యంగా విద్యార్థులకు, యువతకు అందించాలనే ఉద్దేశ్యాన్ని వారు ప్రకటించిన వెంటనే, వారు వ్రాసే గ్రంథాలను "ఉపనిషద్ రత్నావళి'' పేరుతో శ్రీ వేదభారతి ప్రచురించుటకు ఆమోదించవలసిందిగా వారిని ప్రార్థించాము. వారు దయతో మా ప్రార్ధనను అంగీకరించారు. వారికి మా హృదయ పూర్వక అభివందనములు, కృతజ్ఞతలూ కూడా!!

13. అద్భుతమైన రచనతో నాలుగు భాగాలుగా వెలువడిన "ఉపనిషద్ రత్నావళి" లోని విషయాలు స్థూలంగా ఈ విధంగా ఉన్నాయి :

| | | |
|---|---|---|
| **మొదటి భాగం** | : | మన ప్రాచీన వాఙ్మయం, ఉపనిషత్తుల స్వరూప స్వభావాలు, ఈశావాస్యోపనిషత్తు, కేనోపనిషత్తు; |
| **రెండవ భాగం** | : | ముండకోపనిషత్తు, ప్రశ్నోపనిషత్తు, తైత్తిరీయోపనిషత్తు; |
| **మూడవ భాగం** | : | ఛాందోగ్యోపనిషత్తు, ఐతరేయోపనిషత్తు, కఠోపనిషత్తు; |
| **నాలుగవ భాగం** | : | బృహదారణ్యకోపనిషత్తు, మాండూక్యోపనిషత్తు, శ్వేతాశ్వతరోపనిషత్తు. |

14. **మహామహోపాధ్యాయ ఆచార్య శ్రీ పుల్లెల శ్రీరామచంద్రుడు** గారు ఈ నాలుగు భాగములను సునిశిత దృష్టితో పరిశీలన చేసి వారి అనుగ్రహ వచనములను, ఆమోదమును 'ప్రమోదము' అను శీర్షికతో అందించిరి. వారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

15. "ఉపనిషద్ రత్నావళి" ద్వారా మేము చేస్తున్న ఈ ప్రయత్నాన్ని అందరూ ఆశీర్వదిస్తారని, ఆమోదిస్తారని భావిస్తూ, తమ వంతు కృషిగా, ఇంటా, బయటా, విద్యార్థులకు, యువతకు, ఈ విజ్ఞానాన్ని తప్పక అందించవలసిందిగా అందరినీ కోరుచున్నాము.

ఇట్లు

**డా॥ రేమెళ్ళ అవధానులు**

సంపాదకుడు, "ఉపనిషద్ రత్నావళి"

వ్యవస్థాపకుడు: **"శ్రీ వేద భారతి"** (ధార్మిక సంస్థ)

హైదరాబాద్

25.07.2010

**గురుపౌర్ణమి**

**వాచస్పతి, వేదాంతసాగర, శాస్త్ర కళానిధి, ప్రతిభామూర్తి,**
**మహామహోపాధ్యాయ, పద్మశ్రీ**
**ఆచార్య శ్రీ పుల్లెల శ్రీరామచంద్రుడు**

**శ్రీ**
**ఓమ్ స్వస్తి శ్రీగణేశాయ నమః**
**శ్రీ శంకరభగవత్పాదాః విజయన్తే**

# ప్రమోదము

'ఉపనిషత్' శబ్దానికి చెప్పిన అనేక అర్థాలలో ఒకటి 'రహస్యము' అను అర్థం. రహస్యము అనగా తెలియడం కష్టమైనా ప్రయత్నపూర్వకంగా తెలిసికొనదగినది. ఎక్కడనో సుదూరదేశంలో ఉన్న వస్తువు కూడా తెలియనిదే. కాని దానిని 'రహస్యం' అని అనం. ఏది మనకు దగ్గరనే ఉంటూ మనకు తెలియదో అది పరమరహస్యం. ఇలాంటి పరమరహస్యం ఆత్మతత్త్వం. ఆత్మ అనేది 'నేను, నేను' అను అనుభవంలో అందరికీ గోచరమైనదే. అయినా కూడ దాని తత్త్వం, యథార్థస్వరూపం ఏమో ఎవరికీ తెలియదు. అందుచేతనే ఇది పరమరహస్యం, ఉపనిషత్తు. ఈ పరమరహస్యానికే కాకుండా, దీనిని బోధించే గ్రంథానికి కూడా ఉపనిషత్తు అని పేరు.

వేదాల చివరి భాగాలుగా ఉండడంచేత ఉపనిషత్తులకు వేదాంతములు అని కూడ పేరు. ఉపనిషత్తుల అర్థాన్ని ఏ విధంగా నిర్ణయించాలో బోధించిన శాస్త్రం **ఉత్తరమీమాంసా శాస్త్రం**. దీనికే **వేదాన్తశాస్త్రం** అని కూడా ప్రసిద్ధమైన నామధేయం. ఈ శాస్త్రానికి మూలగ్రంథం బాదరాయణాచార్యులు రచించిన **బ్రహ్మసూత్రాలు**. ఈ శాస్త్రంలో చేసిన మీమాంస, విచారణ అంతా జీవాత్మ స్వరూపాన్ని గూర్చియే. అందుచేత దీనికి **శారీరకమీమాంస** అని కూడా పేరు. శారీరకుడు అనగా ఈ పాంచ భౌతిక శరీరంలో 'నేను' అను అభిమానంతో ఉన్న చైతన్యం.

శ్రీ శంకరభగవత్పాదులు **బ్రహ్మసూత్రాలకు శారీరకమీమాంసా భాష్యం** అను పేరుతో ఒక విస్తృత వ్యాఖ్యానం (ఈ భాష్యమే మనకీనాడు లభిస్తున్న అతి ప్రాచీన భాష్యం) రచించి, ఈ **బ్రహ్మసూత్రాలలో** ప్రధానంగా నిర్దిష్టములైన పది ఉపనిషత్తులకు, ఉపనిషత్సారసంగ్రాహకమైన భగవద్గీతకు కూడా భాష్యాలు

రచించారు. ఈ ప్రస్థానత్రయానికి, ప్రధానంగా ఉపనిషత్తులకు సంబంధించిన పరిచయం ఏతద్గ్రంథప్రారంభంలో డా॥ అవధానులు గారు, ప్రధాన గ్రంథ రచయిత శ్రీ కళానిధి సత్యనారాయణమూర్తి గారు ఇచ్చి ఉన్నారు.

ఉపనిషత్తులలో ఏమున్నదో తెలిసికోవాలను కోరిక కలగడం కూడా ఒక పూర్వజన్మకృత సుకృత ఫలమే. అలాంటి కోరిక ఉన్నవారు సరియైన సంస్కృత భాషాజ్ఞానంతోపాటు శాస్త్ర మర్యాదాజ్ఞానం కూడ ఉంటేనే కాని మూలగ్రంథాలు, తద్భాష్యాలు అర్థం చేసికొని ఆనందించజాలరు. అలాంటి జిజ్ఞాసువుల అభిలాషను పూర్తిగా సఫలం చేయడం కోసం శ్రీ కళానిధి సత్యనారాయణమూర్తిగారు **ఉపనిషద్ రత్నావళి** అను ఈ నాలుగు సంపుటాల గ్రంథంలో ఉపనిషత్సారాన్నంతనీ అందజేయగా శ్రీ వేదభారతీ స్థాపకులైన డా॥ రేమెళ్ల అవధానులు గారు పుస్తకాలను పఠితజన కరకమలా లంకారములుగా వెలయించుచున్నారు.

ఈ గ్రంథంలో పది ఉపనిషత్తులలోని ప్రధాన విషయాలన్నీ తేటతెలుగులో వివరింపబడి ఉన్నాయి. ఈ ఉపనిషద్దశకంలో ప్రధానంగా ప్రతిపాదించబడిన విషయం అద్వైతసిద్ధాంతం. అయితే ఈ అద్వైతస్థితిని చేరుకోవాలంటే సాధకుడు ద్వైతమార్గంలోనే చాలదూరం ప్రయాణం చెయ్యాలి. అద్వైతతత్త్వాన్ని గూర్చి నాలుగుమాటలలో చెప్పి వేయవచ్చును. అది మనసుకు పట్టాలంటే – ఈ ప్రపంచం స్వరూప స్వభావాలేమిటి, ఎందుకు వచ్చినది, ఎలా వచ్చినది, అనేక విధాల జీవన విధానాలు గల జీవుల అసలు స్వరూపం ఏమిటి, అద్వైతతత్త్వ సాక్షాత్కారానికి సాధనాలేవి అను విషయాలు కూడా చెప్పవలసి ఉంటుంది. ఆ విషయాలన్నీ ఉపనిషత్తులలో ప్రధానంగా గురుశిష్యసంవాద రూపాలైన ఉపాఖ్యానాల ద్వారా ప్రతిపాదింపబడ్డాయి. సాధనాలుగా దాదాపు ముప్పైరెండు ఉపాసనలు కూడా ఉపదేశింపబడ్డాయి. సాధకుడు వీటిలో ఏదో ఒకటిరెండు ఉపాసనలు చేసికొంటే చిత్తశుద్ధిని సంపాదించుకొని అద్వైతతత్త్వ సాక్షాత్కారం పొందగలుగుతాడు. ఈ విషయాలన్నీ శ్రీ సత్యనారాయణమూర్తి గారు వేరువేరు శీర్షికల క్రింద విశదీకరిస్తూ ఒక్కొక్క ఘట్టంలో ఉన్న వైశిష్ట్యాన్ని స్పష్టీకరించారు. ఆధునిక కాలానికి, ఆధునికుల ఆలోచనలకు తగువిధంగా సమన్వయించారు. తెలుగు పద్యాలు కూడా ఉదాహరించారు.

సర్వము ఈశ్వరతత్త్వంచేత ఆచ్ఛాదితమైనదే. అందుచేత ధనతృష్ణాదులకు గాని, పరస్పర ద్వేషాదులకు గాని తావులేదు అను ఈశావాస్యోపనిషతు ఉపదేశాన్ని విశదీకరిస్తూ దీనిలో ప్రస్తావించిన విద్యా-అవిద్యల స్వరూపం విషయంలో వ్యాఖ్యాతల అభిప్రాయభేదాలను సంక్షిప్తంగా తెలిపారు. శ్రీ శంకరభగవత్పాదులు జ్ఞానకర్మలకు సముచ్చయం (ఒకే వ్యక్తి ఒకే కాలంలో ఆ రెండు మార్గాలూ అనుసరించడం) కుదరదని తమ భాష్యాలలో అనేక స్థలాలలో ప్రతిపాదించారు. ఆ విషయం కూడా గ్రంథరచయిత స్పృశించారు. అద్వితీయాత్మతత్త్వజ్ఞానం కలిగిన వానికి కర్మలతో సంబంధం ఉండదనీ, భేదబుద్ధితో కర్మాచరణం చేస్తున్నంతవరకు జ్ఞానం కలిగే ప్రసక్తి లేదనీ శ్రీ శంకర భగవత్పాదుల అభిప్రాయం. ఇక్కడ వీరు చెప్పినది అద్వితీయాత్మజ్ఞానం అను మాట గుర్తించక కొందరు 'జ్ఞానం భక్తికి సాధనం' అని వాదిస్తూ జ్ఞానకర్మసముచ్చయం అంగీకార్యమే అని అంటూంటారు. భక్తి అనగా భేదబుద్ధితో చేసే సగుణోపాసన. అలాంటి ఉపాసన చేయదలచిన వారికి ఉపాస్యదేవతను గూర్చి, ఉపాసనా విధానాలను గూర్చి జ్ఞానం ఆవశ్యకమే. అది ఆ ఉపాసనకు, భక్తికి అంగం కావచ్చును; ఆ రెండూ ఒకే సమయంలో కలిసి ఉండవచ్చును అది శ్రీ శంకరభగవత్పాదులకు కూడా అంగీకార్యమే. వాస్తవంలో భక్తి కూడా కర్మాంతర్గతమే. అందుచేత భక్తి యోగం అంటూ స్వతంత్రంగా ఒకటిలేదు. అందుచేతనే శ్రీ కృష్ణుడు భగవద్గీతలో –

"లోకేఽస్మిన్ ద్వివిధా నిష్ఠా పురాప్రోక్తా మయానఘ ।
జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్ ॥". (3.3)

అని యోగాలు రెండే అని చెప్పాడు. అందుచేత "To think that Jnana and Bhakti are different is ignorance. Jnana without Bhakti is useless tinsel". అంటూ చాలకాలంక్రితం ఒక మేధాశాలియైన రాజకీయ నాయకుని భావం శాస్త్ర సమ్మతం కాజాలదు.

కేనోపనిషత్తులో చివరనున్న ఒక ఉపాఖ్యానం చిన్నదైనా మానవునకు గొప్ప ఉపదేశాన్ని ఇచ్చేదిగా ఉన్నది. దానిని గ్రంథరచయిత తగువిధంగా పాఠకులకు స్మరింపచేశారు. మనోహరమైన ఒక ఆఖ్యాయికతో కఠోపనిషత్తు అద్వైతతత్త్వాన్ని తత్సాధనలను ఏ విధంగా ఉపదేశిస్తున్నదో విశదీకరించారు.

ఇతరాంశాలతో ప్రశ్నోపనిషత్తులో రెండు ప్రధానమైన విషయాలు ప్రతిపాదింపబడ్డాయి. ఉపనిషదాదులతో అంతగా పరిచయం లేనివారికి 'ప్రాణం' అను తత్త్వాన్ని గూర్చి తెలియడానికి అవకాశం తక్కువగా ఉంటుంది. ప్రాణం అనగానే ప్రాణవాయువు, దాని అపానాది భేదాలు అని మాత్రమే అనుకోవడానికి అవకాశం ఉంది. 'ప్రాణం' అనేది వాయువుకంటే భిన్నమైనది, సర్వత్ర వ్యాపించినదీ అయిన ఒక తత్త్వం. ఇది వాయువు ద్వారా పనిచేస్తున్నట్లు కనబడినా, దానికంటే భిన్నమైనది. ఇది ఉన్నంతవరకు ప్రాణి సజీవంగా ఉంటుంది. అది తప్పుకొంటే ఇంద్రియాదులు అన్నీ తప్పుకొంటాయి. ఇది కూడా పరమాత్మనుండి పుట్టిన తత్త్వమే అని సూత్ర భాష్యంలో ప్రతి పాదింపబడింది. దీనిని గూర్చి పురుషునిలోని షోడశ కళలను గూర్చీ ప్రశ్నోపనిషత్తు సవిస్తరంగా ప్రతిపాదించినది. ఆ విషయాలన్నీ శ్రీ సత్యనారాయణ మూర్తిగారు స్పష్టంగా వివరించారు. ఇతరోపనిషత్తులలో స్పష్టంగా లేని పంచకోశ సిద్ధాంతం తైత్తిరీయోపనిషత్తు ప్రతిపాదించి అన్నమయ – ప్రాణమయ – మనోమయ – విజ్ఞానమయ – ఆనందమయ, కోశాలకు కూడా అతీతమై తదంతర్గతంగా ఉన్న బ్రహ్మ స్వరూపాన్ని నిరూపిస్తున్నది. ఛాందోగ్య – బృహదారణ్యకోపనిషత్తులు పరిమాణం చేత, విషయ వైవిధ్యం చేత అతివిశాలమైనవి. ఉపాసనలన్నీ వీటిలోనే బోధింపబడి ఉన్నాయి. వీటిలోని విషయాన్ని సంక్షిప్తంగా పరిచయం చేయడం సామాన్యులకు సాధ్యం కాని పని. ఆపనికూడా శ్రీ సత్యనారాయణమూర్తి గారు సాధించి యాజ్ఞవల్క్యునితో గార్గ్యాదులకు జరిగిన సంవాదాలను సంగ్రహించిన సందర్భంలో ఆధునిక పాఠకులకు కనువిప్పు కలిగించే అనేక టిప్పణులు కూడా చేశారు.

పది ఉపనిషత్తుల సారాన్ని అందరికీ అర్థమయే భాషలలో అందించడం అనేది ఆ విషయాలను గూర్చి కొంతకాలం నిరంతరమననం చేసిన వారికి మాత్రమే సాధ్యం అవుతుంది. ఈ గ్రంథం చూస్తే శ్రీ సత్యనారాయణమూర్తి గారు చాలాకాలం మననం, సాధనమూ చేశారనిపిస్తుంది.

వీరు మనకందించిన ఉపనిషత్సారం ఒక ఎత్తు: మొదటి సంపుటి ప్రారంభంలో యాభై (50) పేజీలలో 'తొలిపలుకు', 'ఉపోద్ఘాతం' అను శీర్షికలక్రింద వ్రాసిన విషయాలు హిందూమతం విషయంలో వారికున్న

పరినిష్ఠితమైన అవగాహనను లోకానుభవాన్నీ స్పష్టీకరిస్తున్నాయి. ఈ పుస్తకాలు చేతికి అందగానే, ప్రతి ఒక్కరూ తప్పక చదువవలసిన భాగాలు ఇవి.

డా॥ అవధానులు గారు సంపాదకీయంలోను, పీఠికలోను కూడా ఉపనిషత్తులకు సంబంధించిన అనేక విషయాలు సూచించారు. శ్రీ వేదభారతి ప్రతిష్ఠాపకులైన డా॥ అవధానులు గారు ఆ సంస్థ ద్వారా ఎన్నో గ్రంథాలు ప్రచురించారు, ప్రచురిస్తున్నారు. వాని అన్నింటిలోకి ఈ గ్రంథం సమసమాజానికి ఉపకరించే ఎన్నో విషయాలతో నిండి ఉన్నదవడం చేత - విద్యానాథుడు సరస్వతీదేవిని "శ్రుతిశిర:సీమన్తముక్తామణి" అన్నట్లు - **శ్రీ వేదభారతీ శిర:సీమన్తముక్తామణి** గా ప్రకాశించగలదని నా ధృఢవిశ్వాసం.

**పుల్లెల శ్రీరామచంద్రుడు**

హైదరాబాదు

25.07.2010

# పీఠిక

**డా॥ రేమెళ్ళ అవధానులు**

**"శ్రీ వేదభారతి" సంస్థాపకులు.**

ఈ సృష్టి ఉన్నంతకాలం, ప్రతిమనిషి కోరుకునేది "ఆనందం". ఆ ఆనందాన్ని పొందాలని, సొంతం చేసుకోవాలని ఆరాటపడుతూనే ఉన్నాడు. ఇందులో భిన్నాభిప్రాయాలకు అవకాశం లేదు.కాని కొన్ని ప్రశ్నలు మాత్రం ఉన్నాయి. – "ఆనందం" అంటే ఏమిటి? అడ్డంకులనన్నింటినీ దాటి ఆనందాన్ని ఎట్లా పొందాలి? తాను పొందాలనుకుంటున్న ఆనందం యొక్క స్వరూప స్వభావాలు ఏమిటి? ఆ ఆనందాన్ని పొందాలనుకుంటున్న తాను ఎవరు? మొదలైనవి ఇంకా ఎన్నో ప్రశ్నలు.

ఈ ప్రశ్నలకు సమాధానాలు అందించడానికి చాలామంది మహానుభావులు ముందుకు వచ్చేరు. చాలా సిద్ధాంతాలు వచ్చేయి. చాలా మతాలు వచ్చేయి. చాలా వాదాలు వచ్చేయి. చాలా గ్రంథాలు కూడా వచ్చేయి. వీటిల్లో, శారీరకమైన సుఖమే ఆనందం అని కొందరంటే, అది కాదని మరికొందరన్నారు.

పై ప్రశ్నలన్నింటికీ అతి విస్తృతమైన, సమగ్రమైన సమాధానం వేదాల్లో కనిపిస్తుంది. వేదం అంటే జ్ఞానం అని అందరూ చెబుతారు. అయితే, వేదాలకు భాష్యం వ్రాసిన శ్రీ సాయణాచార్యులవారు ఇట్లా వ్రాశారు.

"ఇష్టప్రాప్తి అనిష్ట పరిహారయోః అలౌకికాన్ ఉపాయాన్ యో గ్రంథః వేదయతి స వేదః".

"ప్రతిజీవి కోరుకునే ఇష్టమైనవి పొందుట, అనిష్టమైన వాటిని తొలగించుట – అనువాటికి, అలౌకికమైన ఉపాయాలను తెలియజేసే గ్రంథమే వేదము". మరి వేదంయొక్క ప్రయోజనం – లౌకికమైన కోరికలను అలౌకికమైన ఉపాయాలద్వారా తీర్చుకోవడమేనా? లేక ఇంకేమైనా ఉందా? ఈ విషయంలో చాలా వివరణాత్మకమైన శాస్త్రాలు ఏర్పడ్డాయి.

వేదం యొక్క ప్రయోజనం – "ధర్మాన్ని తెలుసుకొని అనుష్ఠించడం" అని జైమిని మహర్షి అన్నారు. ("అథాఽతో ధర్మజిజ్ఞాసా"). ఈ విషయాన్ని

వివరణాత్మకంగా తెలిపేదాన్ని పూర్వమీమాంసా శాస్త్రం అంటారు. అయితే, కొందరు ఇంతటితో ఆగలేదు. చాలా శ్రమపడి తెలుసుకొనిన ధర్మాన్ని అనుష్ఠించడం యొక్క ప్రయోజనం ఏమిటి? అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు సమాధానం - చిత్తశుద్ధిని సాధించడం (అంటే, మనస్సును నిర్మలంగా చేసుకోవడం), తర్వాత పరబ్రహ్మాన్ని గూర్చి తెలుసుకొని, శాశ్వతమైన ఆనందాన్ని పొందడం - అని శ్రీ బాదరాయణ మహర్షి అన్నారు ("అథాతో బ్రహ్మజిజ్ఞాసా"). ఈ విషయాలను ఈ దృష్టితో వివరించేదాన్ని ఉత్తర మీమాంసా శాస్త్రం అంటారు. దీనిలో ముఖ్యంగా మూడు భాగాలు ఉన్నాయి. 1. ఉపనిషత్తులు, 2. బ్రహ్మసూత్రాలు, 3. భగవద్గీత. ఈ మూడింటిని కలిపి 'ప్రస్థానత్రయం' అంటారు. ఈ మూడింటిలోను, ఉపనిషత్తులు సామాన్యంగా వేదాలకు చివరి భాగాల్లో లభ్యమవడం మూలంగా "వేదాంతములు" అనే పేరుతో పిలవబడుతున్నాయి. ఉపనిషత్తుల మూలంగా, మొత్తం ఉత్తర మీమాంసా శాస్త్రాన్ని వేదాంత శాస్త్రంగా కూడా పిలుస్తారు. ఉపనిషత్తులను గురించి తెలుసుకొనేముందు, వాటికి ఆధారమయిన వేదాలను గురించి సంక్షిప్తంగానైనా తెలుసుకోవడం అవసరం. వేదాలు నాలుగని - అవి ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వణవేదము అని అందరకూ తెలుసు. ఈ నాలుగు వేదాలకు 1131 శాఖలు ఉండేవి. కాని ఈనాడు మొత్తం 13 శాఖలు మాత్రమే లభిస్తుండగా, వాటిలో ఏడు వేద శాఖలు మాత్రమే గురుముఖతః అధ్యయనానికి లభిస్తున్నాయి. మిగిలిన శాఖలన్నీ గత వేయి సంవత్సరాల విదేశీయుల, అన్య మతస్థుల దురాక్రమణల సమయంలో కనుమరుగయ్యాయి. ఈ మిగిలిన వేదశాఖలనైనా పరిరక్షించుకొందామని శ్రీ వేదభారతి కృషి చేస్తోంది.

ఇక వేదశాఖల నిర్మాణం విషయానికి వస్తే, ప్రతివేదశాఖలోను నాలుగు అంతర్భాగాలు ఉంటాయి. అందులో మొదటి భాగాన్ని సంహిత అంటారు; రెండవ భాగాన్ని బ్రాహ్మణం, మూడవ భాగాన్ని ఆరణ్యకము, నాల్గవ భాగాన్ని ఉపనిషత్తులు అంటారు. మొదటి రెండు భాగాల్లో యజ్ఞయాగాది కర్మకాండ గురించిన వివరాలు ఎక్కువగా ఉండగా, మూడవ భాగంలో వానప్రస్థాశ్రమ ధర్మాలకు చెందిన వివరాలు లభిస్తాయి. ఇక నాల్గవదైన ఉపనిషత్తులలో ఆత్మ, పరమాత్మల విషయాలకు చెందిన జ్ఞాన విశేషాలు కన్పిస్తాయి. ఉపనిషత్తులు అని పిలవబడుతున్న వాటిలో, అతి ప్రముఖమైనవి పది ఉపనిషత్తులని

గుర్తించారు. ఈ ఉపనిషత్తులు ఏయే వేదశాఖలలో లభిస్తున్నాయో తెలియజేయడానికి ఈ క్రింది పట్టిక ఉపయోగ పడుతుంది.

**పట్టిక :- ఉపనిషత్తులు - వేదములు**

| క్రమ సంఖ్య | ఉపనిషత్తు పేరు | వేదము |
|---|---|---|
| 1 | ఐతరేయ | ఋగ్వేదము |
| 2 | కఠ | కృష్ణ యజుర్వేదము |
| 3 | తైత్తిరీయ | కృష్ణ యజుర్వేదము |
| 4. | శ్వేతాశ్వతర | కృష్ణ యజుర్వేదము |
| 5 | ఈశావాస్య | శుక్ల యజుర్వేదము |
| 6 | బృహదారణ్యక | శుక్ల యజుర్వేదము |
| 7 | కేన | సామవేదము |
| 8 | ఛాందోగ్య | సామవేదము |
| 9 | ప్రశ్న | అథర్వణ వేదము |
| 10 | ముండక | అథర్వణ వేదము |
| 11 | మాండూక్య | అథర్వణ వేదము |

ఉపనిషత్తులన్నీ జ్ఞానకాండకు చెందినవిగా గుర్తింపబడినా, కొన్ని ఉపనిషత్తులు ఉపాసనా విధానాలకు ఎక్కువ ప్రాధాన్యమిచ్చినట్లు కనిపిస్తుంది. అయితే, సామాన్యంగా అందరూ, పైన పేర్కొన్న పది ఉపనిషత్తులను అధ్యయనం చేస్తూ ఉంటారు.

ప్రపంచంలోని మనుష్యులంతా సుఖంగా ఉండాలని భావించే వ్యక్తులు, సమాజాలు, ప్రభుత్వాలు, ప్రపంచ సంస్థలు కూడా యథాశక్తి ప్రణాళికలు వేస్తున్నారు, ప్రయత్నిస్తున్నారు. కానీ, ఈ ప్రయత్నాలు, వాటి వెనుక ఉన్న ఆలోచనలు, ప్రణాళికలు చాలా ప్రాథమికమైన, అతి పరిమితమైన స్థాయిల్లో ఉంటున్నాయి. అయితే, ప్రాచీన భారతీయ మహర్షులు వీటన్నింటిని పరిశీలించి, వీటి పరిమితులను గుర్తించి, అవరోధాలను అధిగమించి, అన్నింటికంటె ఉన్నతమైన స్థాయిలో, శాశ్వత ప్రాతిపదిక ఆధారంగా ఆలోచనలు చేసి మనం "ఆనందం"గా ఉండడానికి కావలసిన మార్గనిర్దేశం చేశారు. ఆ మహర్షులు మనకు అందించిన అనర్ఘ రత్నాలవంటి సందేశాలే

"ఉపనిషత్తులు". ఆ ఆలోచనా స్రవంతిలో ఆధ్యాత్మిక జిజ్ఞాసతోబాటు, అతి విశిష్ట శాస్త్రీయ దృక్పథం కన్పిస్తుంది. ఈ ఉపనిషత్తులలోని ప్రశ్నలు, సమాధానాలు వింటూ ఉంటే, సంప్రదాయబద్ధమైన ఆచార వ్యవహారాలను "తు,చ" తప్పకుండా పాటిస్తూనే, సత్యాన్వేషణకై ధైర్యంతో స్వేచ్ఛగా వారు ఆలోచన చేయగల్గినట్లు తెలుస్తుంది.

అటువంటి ఉపనిషత్తులను చదివి అర్థం చేసుకోవడానికి ముందు, కలుషితమైన వాతావరణంలో ఉంటున్న మన మనస్సులను ఈనాటి పరిస్థితుల నుండి వేరుచేసి, ఆనాటి పరిస్థితులకు, ఆ మహర్షుల జీవన విధానానికి అనుగుణంగా మార్పుచెందించి, ఆలోచించగలగాలి. అప్పుడే ఉపనిషత్తులను కొంతవరకైనా అర్థం చేసుకోగలుగుతాము.

"ఉపనిషత్" అనే శబ్దం ఎట్లా ఏర్పడిందో శ్రీ శంకర భగవత్పాదులవారు తమ కఠోపనిషత్తు భాష్యంలో ఒకచోట ఇట్లా వ్రాశారు.

"సదేర్ధాతోః విశరణ గత్యవసాదనార్థస్య ఉపనిపూర్వస్య క్విప్ ప్రత్యయాంతస్య రూపం ఉపనిషదితి॥" దానికి వివరణ– "ఉపనిషత్" అనే శబ్దము "సద్" అనే ధాతువు నుండి ఏర్పడింది. ఈ "సద్" అనే ధాతువుకు మూడు అర్థాలు ఉన్నాయి. 1) విశరణము (నాశనము చేయుట); 2) గతి; 3) అవసాదనము (శిథిలము చేయుట).

"ఉప" "ని" అను రెండిటిని ఉపసర్గలు అంటారు. శబ్దానికి ప్రధానమైన ధాతు రూపానికి ఉపసర్గలు కలిసినపుడు విశిష్టమైన పదములు ఏర్పడతాయి. ఉదాహరణకు "హారము" అను పదానికి రకరకాల ఉపసర్గలను చేర్చుటవలన, "ఆహారము, విహారము, సంహారము" మొదలైన పదాలు ఏర్పడతాయి. వాటి అర్థాలు భిన్నంగా ఉంటాయి. ఈ విధంగా "ఉప", "ని", అను ఉపసర్గలతో కూడిన "సద్" ధాతువు యొక్క రూపంతో ఏర్పడిన "ఉపనిషత్తు" అను పదానికి అనేక అర్థాలు ఉన్నాయి.

- వ్యక్తులలో ఉండే అవిద్య అను సంసార బీజమును నాశనము చేయునవి అగుటచే ఉపనిషత్తులు అని ఒక అర్థం.
- మోక్షాన్ని ఆకాంక్షించేవారిని పరమాత్మ దగ్గరకు జేర్చేవి గనుక ఉపనిషత్తులు అని ఇంకొక అర్థం.

- జన్మ, వార్ధక్యము మొదలైన ఉపద్రవములను శిథిలము చేయునవి గనుక ఉపనిషత్తులు అని మరొక అర్థం.
- అధ్యయనం చేసేవారికి ఉపనిషత్తు అంటే "గ్రంథం" అని ఒక అర్థం కాగా, ఆ గ్రంథం ద్వారా అందించబడిన "విద్య" అని ఇంకొక అర్థం.
- ఇంకా ఎన్నెన్నో అర్థాలు ఉన్నాయి.

ఈ ఉపనిషత్తులను అధ్యయనం చేయడం వలన ప్రయోజనమేమిటని ప్రశ్న వేసుకొని శ్రీ శంకరాచార్యులవారు కఠోపనిషద్భాష్యంలో ఇట్లా వ్రాశారు.

యథోదకం శుద్ధే శుద్ధ మాసిక్తం తాదృగేవభవతి।
ఏవం మునేర్విజానత ఆత్మా భవతి గౌతమ॥ (కఠ 2.1.15)

"శుద్ధమైన జలమునందు శుద్ధమైన జలమును కలిపినచో ఒక్కటిగా కలిసినట్లుగా, ఆత్మ యొక్క ఏకత్వమును తెలిసిన మననశీలుడైన ముని యొక్క ఆత్మకూడా (పరమాత్మతో కలిసి) అట్లే అగును. అందువలన ఓ గౌతమ! కుతార్కిక భేద దృష్టిని, నాస్తిక కుదృష్టిని విడచిపెట్టి, వేలాదిమంది తల్లిదండ్రులకంటే కూడ అధికముగా మన హితమును కోరు వేదముచే ఉపదేశించబడిన ఆత్మ యొక్క ఏకత్వ దర్శనమును అభిమాన రహితులై అందరునూ ఆదరించెదరుగాక". ఆ స్థితియే శాశ్వతమైన ఆనందము. అదియే అందరునూ పొందవలసి ఉంది.

ఈ ఆనందాన్ని వివరించే ఉపనిషత్తులలోని ప్రధాన అంశాలను అందిస్తున్న "ఉపనిషద్ రత్నావళి" పుస్తక పరంపరను అందరూ దయతో ఆశీర్వదించాలని కోరుచున్నాము.

హైదరాబాద్ **డా॥ రేమెళ్ళ అవధానులు**
25.07.2010

# తొలి పలుకు

## 1. నిత్యనూతన సారస్వతం

అనేక వేల సంవత్సరాలక్రితం మహర్షులు తాము దర్శించి, కారుణ్య దృష్టితో లోకానికి అందించిన ఉపనిషత్తులకు, శాస్త్ర సాంకేతిక రంగాలలో అద్భుత ప్రగతి సాధిస్తున్న ప్రస్తుత కాలంలో కూడా ప్రాధాన్యం ఉందా? అవి చదవకపోతే ఏమవుతుంది? అనే ప్రశ్నలు ఉత్పన్నం అవడం సహజమే. ప్రాచీనత సంతరించుకున్న కొలది ఎంతో సారస్వతం కాలం చెల్లినదిగా పరిగణించబడడం మనం చూస్తూనే ఉన్నాం. అయితే సార్వజనీన, సార్వకాలిక సారస్వతం కూడా ఉంటుందని, అది ఏ యుగానికయినా అన్వయించే రీతిలో వెలయించబడుతుందనీ గ్రహించాలి. నిజానికి సారస్వతానికి విలువ కట్టేటప్పుడు దాని దృక్పథమే ముఖ్యం గానీ వయస్సు కాదు. అలా చూసినప్పుడు ఉపనిషత్తులు ఏ యుగానికీ అప్రస్తుతం కావు. అవి నిత్యనూతన సారస్వతమే గాని కాలం చెల్లినవి కానే కాదు.

ఇక ఉపనిషత్తులు చదవకపోతే ఏమవుతుందనేది రెండవ ప్రశ్న. మనం చూస్తూనే ఉన్నాం ఏమీ చదవకపోయినా ఏమీ కాకుండా హాయిగా ఉన్నవాళ్ళ ఎంతమంది లేరు? అలాగే ఎంతో చదువుకుని నిండు కుండలా తొణకకుండా అతిసామాన్యమైన జీవితం గడుపుతున్న వాళ్ళు కూడా అంతమందే ఉన్నారు కదా. వీరిలో ఎవరుగొప్ప అనే ప్రశ్నకి సమాధానం బదులుపలికే వ్యక్తుల సంస్కారం మీద ఆధారపడి ఉంటుంది. కొందరికి భౌతికంగా సుఖంగా ఉంటే చాలు, మరికొందరు భౌతికస్థాయి దాటి భావనా ప్రపంచంలో విహరిస్తూ జీవిత పరమార్థం ఏమిటి అని ఆలోచిస్తూ ఉంటారు. వారికి ఈ ఉపనిషత్తులు షడ్రసోపేత విందు భోజనం, అమృత రసాస్వాదనం.

అలాంటప్పుడు అభిరుచికనుగుణంగా ఉపనిషత్తులను చదివేవాళ్లు చదువుతారు, లేనివాళ్లు మానేస్తారు. మరి మీరెందుకు వీటిని భుజాన్ని వేసుకొని ప్రచారం చేస్తున్నారంటే, కారణం పెద్దగా వెతుక్కోనక్కరలేదు. ఉపనిషత్తులు వెలువడిన కాలంలో కంటే ప్రస్తుత కాలంలోనే వాటి ఆవశ్యకత ఎక్కువగా ఉండడమే! దానికి కారణం క్రింద వివరించబడింది.

## 2. జీవిత పరమార్థం

ప్రాచీన భారతంలో భౌతికస్థాయిలో సుఖజీవనం మీద కంటే జీవితపు విలువలగురించి, జీవిత పరమార్థాన్ని గురించి దృష్టి కేంద్రీకరించారు. ఫలితమే ఉపనిషత్ చింతన. అలాగని శరీరాన్ని ఎంతమాత్రమూ నిర్లక్ష్యం చేయలేదు. దాన్ని దృఢంగా, ఆరోగ్యంగా ఉంచి జీవిత గమ్యం చేరుకోవడానికి ఒక సాధనంగా ఉపయోగించారు. అలాగని భోగలాలసత్వంలో మునిగి తేలనూ లేదు. బాహ్యేంద్రియ నిగ్రహంతోనే అంతరింద్రియ నిగ్రహం సాధ్యమనే సత్యాన్ని గ్రహించి తదనుగుణంగా జీవన విధానాన్ని మలుచుకున్నారు. బాహ్యేంద్రియ నిగ్రహం, గమ్యం – ఈ రెంటి విషయంలోనూ ఆధునిక భారత సమాజమే కాదు యావత్ ప్రపంచ సమాజం కూడా ప్రమాదపు టంచులలోనే ఉందని చెప్పక తప్పదు. ఈ విషయాన్ని విస్తరించి, పొంచివున్న ప్రమాదంనుండి సమాజాన్ని ఉపనిషత్తులు ఎలా కాపాడగలవో ఇప్పుడు చూదాం!.

## 3. విజ్ఞాన వివేకాల మేళవింపు

శాస్త్ర సాంకేతిక రంగాలలో మనం సాధించిన ప్రగతి ఊహించలేనిది. అయితే అది ఇప్పుడు వరమా? శాపమా? అనే సందిగ్ధంలో మానవాళి పడింది. శాస్త్ర విజ్ఞానాన్ని మంచికి ఎంతగా వినియోగించుకోవచ్చో, విధ్వంసానికి కూడా అంతగానే వినియోగించుకోవచ్చు. కారణం శాస్త్రవిజ్ఞానం ఏ స్థాయిలో పెరిగిందో అదే స్థాయిలో వివేకం పెరగలేదు సరికదా తిరోగమించిందా అని కూడా అనిపిస్తుంది. మనకున్న శాస్త్రవిజ్ఞానం మన ప్రాచీనులకు లేదు, వారికున్న వివేకం మనకు లేదు. ఇప్పుడు మనకు కావలసినది ఆధునిక శాస్త్ర విజ్ఞానంతో పాటు మన ప్రాచీనుల వివేకం; అంటే విజ్ఞాన వివేకాల మధ్య సమతౌల్యం, వాటి మేళవింపు వ్యక్తి శ్రేయస్సుకు మరియు, సమాజ, మానవాళి శ్రేయస్సుకు కూడ ప్రస్తుతం అవశ్యకం. అయితే అదెలా సాధ్యం?

శాస్త్ర విజ్ఞానం నుండి పుట్టిందే భౌతికవాదం. దాని నుండి ఒక వికృతమైన భోగలాలసత్వం, స్వార్థం, మోహం, అహంకారం అనేక రకాలైన వివక్షతలు – వీటి సమాహారమే అవివేకం. ఉపనిషద్వాఙ్మయాన్నుండి పుట్టినవే

ఆధ్యాత్మిక భావాలు, అద్వైత భావాలు, శరీరంకంటె అతిరిక్తమైన తత్త్వం ఒకటున్నదని, దానిని దర్శించడమే మానవుని ధ్యేయమనే జ్ఞానం. ఈ జ్ఞానం భౌతికత నుండి మానవుణ్ణి దూరంచేసి వివేకవంతుణ్ణి చేస్తుంది. మన ప్రాచీనులు భౌతిక ప్రపంచం అందించే సుఖాల ననుభవిస్తూనే, వివేకవంతమైన ఘర్షణలు లేని సమాజాన్ని సృష్టించుకున్నారు.

శాస్త్ర విజ్ఞానానికి సంబంధించిన ప్రయోగశాలలు బాహ్య ప్రపంచంలో ఉన్నాయి. ఆధ్యాత్మిక తత్త్వాన్ని, వివేకాన్ని ప్రసాదించే ప్రయోగశాల మన అంతరంగంలోనే ఉంది. మన జ్ఞానేంద్రియాలను అంతర్ముఖం చేసి వివేకాన్ని సముపార్జించడానికి మార్గనిర్దేశం చేసేవే మన ఉపనిషత్తులు. మన శాస్త్రవిజ్ఞానం విధ్వంసానికి దారి తియ్యకుండా, మానవ వికాసానికి ఉపయోగపడాలంటే ఆ విజ్ఞానానికి, ఉపనిషత్తులలోని ఆధ్యాత్మిక భావాలను, విజ్ఞానాన్ని జోడించి తీరవలసిందే. కారణం– భౌతికమైన దేహం నుండి జీవితపు విలువలు పుట్టవు. అంతరంగ శుద్ధి ద్వారానే అవి పుడతాయి. అందుచేత ఉపనిషత్తులలోని ఆధ్యాత్మిక భావాలను జోడించి తీరవలసిందే. ఈ కారణంగా ఉపనిషత్తుల అధ్యయనం ప్రాచీనకాలంలో కంటే ఇప్పుడే అత్యావశ్యకమని విజ్ఞులు ముక్త కంఠంతో చెప్తున్నారు. కాని వారి సంఖ్య తక్కువ. భౌతికవాదుల సంఖ్య ఎక్కువ. విద్యావిధానంలో లేని ఉపనిషత్ చింతనకు ప్రచారం అవసరమైంది.

## 4. ఉపనిషత్తులు - శాస్త్ర విజ్ఞానం - హేతువాదం

భౌతికశాస్త్రం ఉపనిషత్తులను అంగీకరించకపోవచ్చు గాని ఉపనిషత్తులు భౌతిక శాస్త్రాన్ని అంగీకరిస్తాయి. వేదాంతం శాస్త్ర విజ్ఞానానికి వ్యతిరేకం కాదు. వేదాంతంలో మూఢవిశ్వాసాలకు గాని మతమౌఢ్యానికి గాని చోటు లేదు. ఏ సిద్ధాంతాన్నైనా ప్రశ్నించే హక్కు ఉంది. అలాగే అన్ని ప్రశ్నలకు సమాధానాలు కూడా ఉన్నాయి. ప్రాచీన భారతంలో శాస్త్ర విజ్ఞానానికి ఇవ్వవలసిన ప్రాధాన్యత ఇవ్వలేదని కొందరంటారు. కాని అది అసత్యం. ఆయుర్వేదం, ఖగోళశాస్త్రం, జ్యోతిష్యశాస్త్రం, మొదలైన అనేక శాస్త్రాలు వర్ధిల్లాయి. వారు పారలౌకిక, లౌకిక విజ్ఞానాలను మేళవించి జీవించారు. కాని నేడు భౌతికస్థాయిలో మాత్రమే మానవుడు ఆలోచించడం సమాజ రుగ్మతలకు దారి తీసింది. శాస్త్రవిజ్ఞానం, ఆధ్యాత్మిక చింతన – రెండూ సమాజంలో సహజీవనం చెయ్యాలన్నదే విజ్ఞుల అభిప్రాయం.

ఇక హేతువాదులు మూఢ విశ్వాసాలను వ్యతిరేకించినంత వరకు వారితో మతానికి ఏ ఇబ్బంది లేదు. కాని మతమే ఒక మూఢ విశ్వాసమని మతం మీద, సంస్కృతి మీద హేతువాదులు చేసే దాడి మాత్రం దారుణం. ఆ దాడులను వారు హిందూ మతానికి హిందువుల సంస్కృతీ సంప్రదాయాలకు మాత్రమే పరిమితి చేస్తారు. ఇతర మత విశ్వాసాల మీద దాడి చేస్తే ఏమవుతుందో వారికి తెలుసు గనుక వాటి జోలికి పోకుండా ఆత్మరక్షణ చేసుకుంటూ ద్వంద్వ విధానాన్ని పాటిస్తూ వారి ఉనికిని చాటుకుంటూ ఉంటారు. అయితే ఇప్పుడు హిందూ సమాజం మీద వారి ప్రభావం అంతంత మాత్రమే. గనుక వారిని చూచి జాలితో నవ్వి వదలిపెడితే సరిపోతుంది.

## 5. ఆర్ష సంస్కృతి

పాశ్చాత్య దేశాలలో క్రైస్తవం వచ్చేవరకు అసలు వారికి మతమే లేదు. తరువాత క్రైస్తవం వచ్చినా, శాస్త్ర సాంకేతిక విప్లవం అందించిన భోగలాలస జీవితానికి, ఆధ్యాత్మికతకు సమన్వయం తీసుకురాలేకపోయింది. ఫలితం ఇప్పుడు పాశ్చాత్యదేశాలలోను అమెరికాలోను క్రైస్తవం నామకః (*mere denomination*) ఉందిగాని, జనజీవన విధానంమీద దాని ప్రభావంలేదు. మరణించిన వ్యక్తి ఆత్మ శాంతికి ప్రార్ధన జరపడానికి, వివాహం చేసుకోవడానికి మాత్రమే చర్చికి వెళ్ళే పరిస్థితి ఏర్పడిందని పత్రికలలో చూస్తున్నాం. ఇప్పుడు వివాహం చేసుకోకుండా స్త్రీ పురుషులు భార్యాభర్తలు కాకపోయినా, కలిసి జీవిస్తున్నారు. పుట్టే బిడ్డలకు రక్షణ లేకుండా పోయింది. బాధ్యతతో పిల్లల విద్యాబుద్ధులు పర్యవేక్షించవలసిన తల్లిదండ్రులు విడిపోయి మరొకరితో వెళ్ళిపోతున్నారు. పర్యవసానం–నేరజీవితాలు, మాదకద్రవ్యాల కలవాటు పడడం, జీవితాలు నాశనం కావడం. మౌలికంగా వీటన్నిటికీకారణం – ఉన్నది దేహం ఒకటే అనుకోవడం, దేహానికి అతిరిక్తంగా జీవితానికి వెలుగునిచ్చేది మనలో ఒకటి ఉంది అనే విషయం గుర్తించకపోవడం.

మన సంస్కృతి పాశ్చాత్యసంస్కృతికి భిన్నమైనది. మతానికి జీవితానికి విడదీయలేని బంధం ఉంది. మన సంస్కృతిలో పుట్టినప్పటి నుంచి గిట్టే వరకే కాదు, తరువాత కూడా ఒక హిందువు జీవితంలో జరిగేవన్నీ సంస్కారాలే.

బారసాల, అన్నప్రాశన, అక్షరాభ్యాసం, ఉపనయనం, వివాహం, షష్టిపూర్తి, మరణించిన తర్వాత జరిగే ఉత్తరక్రియలు – అన్నీ సంస్కారాలే. ఇలా ఇవన్నీ జీవితానికి ఒక అందాన్ని, నియతిని కూడా తీసుకువచ్చాయి. ఒకప్పుడు మనజీవన విధానం ఉపనిషత్ బోధనలతో పూర్తిగా పెనవేసుకుని ఉండేదని నిర్ద్వంద్వంగా చెప్పవచ్చు. **మొదటిది** – దేహాత్మాభిమానాన్ని నిరసించి, దేహం అశాశ్వతమని, శాశ్వతమైన ఆత్మతత్వం వైపు దృష్టి మరలించాలని, సామాన్య జీవితాన్ని ఏవిధంగాను నిర్లక్ష్యం చేయకుండా, బాధ్యతలను మరవకుండా ఆధ్యాత్మికత సాధించవచ్చని చెప్పడం. **రెండవది**– జీవితంలో సాధించవలసినవి ధర్మార్థ కామ మోక్షాలనే పురుషార్థాలని, ముఖ్యంగా అర్థకామాలను ధర్మయుతంగా సంపాదించి అనుభవించడమే పరమధర్మమని అనుశాసించడం. **మూడవది** – చేసిన ప్రతికర్మకు ఫలితం ఉంటుందని, అందుచేత దుష్కర్మలను పరిత్యజించాలని బోధించడం. నేను అక్రమ సంపాదన చేసి నలభైకోట్లు ఖర్చుచేసి శ్రీ వెంకటేశ్వర స్వామికి కిరీటం చేయించి పాపప్రక్షాళనం చెసుకుంటానంటే ఒప్పుకోదు శాస్త్రం. ఏ అక్కౌంటు ఆ అక్కౌంటే. **నాల్గవది**– ఈ జన్మ మొదటిదీ కాదు, ఆఖరుదీ కాదు. వచ్చే జన్మ ఉత్తమ జన్మ కావాలంటే దానికి బీజం ఈ జన్మలోనే వేసుకోవాలి, లేకపోతే వచ్చే జన్మలో అధోగతే సుమా, అని హెచ్చరించడం. **అయిదవది** – జనన మరణ వలయంనుండి బయటపడి మోక్షం కోసం ప్రయత్నించడం. **ఆరవది** – మోక్ష సాధనాల గూర్చి ఉపదేశాలు. **ఏడవది** – దాతృత్వం, **ఎనిమిదవది** – అతి ముఖ్యమైనది తల్లిదండ్రుల మీద, గురువుల మీద భక్తి. ఇవన్నీ మన జీవితాలతో, మనం ఉపనిషత్తులు చదివినా చదవకపోయినా, ఒకప్పుడు పెనవేసుకుపోయాయి.

ఇంకా ఇప్పుడు ఉపనిషత్తులను చదవడం ఎందుకనే ప్రశ్న వేసేవారు మన సమాజంలో చాలామందే ఉన్నారు. ఆ ప్రశ్న ఉదయించడం సమంజసమే. నిజానికి ఆ ప్రశ్నకు సమాధానమే ఈ పుస్తకం. ఈ విషయం మరింత వివరించబడింది.

# 6. కుటుంబ వ్యవస్థ

భారతీయ సమాజానికి కుటుంబ వ్యవస్థ ఒక నియతినీ అందాన్నీ చేకూర్చింది. భాధ్యతాయుతమైన జీవనానికి ఇది పట్టుకొమ్మ. పాశ్చాత్యులు అసూయపడే అపురూప సామాజిక వ్యవస్థ. ఇప్పుడు దీనిమీద కూడా దాడి ప్రారంభం అయింది.

'స్త్రీ పురుషులు వివాహం చేసుకోకుండా కలిసి జీవించడం నేరం కాదు కదా! రాధాకృష్ణులు అలాంటి జీవితాన్ని గడిపారు కదా!' అని ఒకప్పుడు వ్యాఖ్యానించిన వారు మన సర్వోన్నత న్యాయస్థానం యొక్క న్యాయమూర్తులే కావడం భారతదేశ దురదృష్టం. అలాంటి అనియత సంబంధంతో పుట్టిన సంతానాన్ని అక్రమ సంతానంగా భావిస్తారనే కనీస అవగాహన కూడా న్యాయమూర్తులకే లేకపోవడం ఆశ్చర్యకరం. శిక్షాస్మృతి క్రింద నేరంకాని దుశ్చర్యలన్నీ ధర్మమే అనుకోవడం అవివేకం.

ఉపనిషత్తులు ఆశ్రమ ధర్మాలను బోధించాయి. బ్రహ్మచర్యంలో విద్యాభ్యాసం, యౌవనంలో గృహస్థాశ్రమం, తరవాత వానప్రస్థాశ్రమం (*retirement from the cares of this world*), చివరిగా సన్న్యాసాశ్రమం (*total renunciation*). ఈ ఆశ్రమాలన్నింటిలోను గృహస్థాశ్రమానికే పెద్దపీట వేశారు. గృహస్థుగా నియమబద్ధమైన జీవితంతో సంతానానికి విద్యాభ్యాసం, వివాహం లాంటివి బాధ్యతతో నిర్వహించి సత్ సమాజాన్ని ఆవిష్కరించడమే గృహస్థ ధర్మం. గృహస్థాశ్రమ ధర్మాల మీద, దాని ఉత్కృష్టత మీద, సమాజ శ్రేయస్సుకు దాని ఆవశ్యకత మీద, ఉన్నతాధికారులకు సమగ్ర అవగాహన ఉండడం సమాజ శ్రేయస్సు దృష్ట్యా ఎంతైనా అవసరం. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వారందరికీ భారతీయ సంస్కృతీ సాంప్రదాయాల మీద అవగాహనా సదస్సులను నిర్వహించడం అత్యావశ్యకం.

గృహస్థాశ్రమంలో నుండి సాధించలేని పురుషార్థం లేదు. బ్రహ్మజ్ఞాని అయిన యాజ్ఞవల్క్యుడు గృహస్థాశ్రమంలో నున్నవాడే! బాధ్యతాయుతమైన పౌరులుగా అందరిని తీర్చిదిద్దే విషయాలు ఉపనిషత్ చింతనలో ఉన్నాయి. గనుక న్యాయమూర్తులతో సహా అందరికీ వాటిమీద అవగాహన ఉండడం

ఎంతైనా అవసరం. కుటుంబ విలువలు ఆర్ష సాంప్రదాయం మనకు ప్రసాదించిన వరం. ఆ పవిత్ర వ్యవస్థను ఖండిస్తూ ఒక ప్రక్కన వార్తాపత్రికలలో తమ పేరును అభ్యుదయ వాదులుగా ప్రచారం చేసుకుంటూనే తమ సంతానానికి సంబంధించి అన్ని జాగ్రత్తలూ తీసుకుంటూ సమాజాన్ని మోసం చేసేవాళ్ళు అనేకమంది ఉన్నారు. కనుక కుటుంబ వ్యవస్థను తెగడడమే ప్రగతిశీలమని ప్రచారం చేసేవాళ్ళని ఎంతమాత్రమూ నమ్మకూడదు. వారి వాదానికి దీటైన సమాధానం ఉపనిషత్తులలోనే ఉంది.

## 7. పెను సవాళ్ళు

చరిత్రలో ఏ మతానికైనా అప్పుడప్పుడు కొన్ని సవాళ్ళు ఎదురౌతాయి. నిజానికి గతంలో హిందూమతం అనేక విపత్కర పరిస్థితులనెదుర్కొంది. ప్రాచీన కాలంలో చార్వాకం, బౌద్ధం, జైనం లాంటి వేదప్రమాణాన్ని అంగీకరించని నిరీశ్వర వాదాలు, మతాలు. వీటిని ఆదిశంకరులు సమర్ధవంతంగా తమ వాదనా పటిమతో నిగ్రహించి హిందూమత చరిత్రలో ఒక నూతనాధ్యాయానికే నాంది పలికారు. ముఖ్యంగా బౌద్ధమత వ్యాప్తికి అడ్డుకట్ట వేశారు. దేశం నలుమూలలా శంకరమఠ స్థాపన చేసి, ఒక విధంగా హిందూ మతాన్ని ఎలా వ్యవస్థీకరించాలో సూచించారు గాని దానిని మనం ముందుకు తీసుకుపోలేకపోయాం. తరువాత భక్తి ప్రధానమైన విశిష్టాద్వైత, ద్వైత మతాచార్యులు శ్రీమద్రామానుజులు, శ్రీమధ్వాచార్యులు వారి వారి సిద్ధాంతాలను విశేష ప్రచారం చేశారు. తత్ ఫలితంగా ఆకాశాన్నంటే సమున్నత వైష్ణవ దేవాలయాలు, వాటికి దీటుగా శైవక్షేత్రాలు వెలసి హిందూమతానికి సంస్కృతికి  బలమైన కేంద్రాలుగా, యాత్రాస్థలాలుగా నేటికీ గణనీయమైన పాత్ర పోషిస్తున్నాయి.

బౌద్ధం తరువాత హిందూమతం ఎదుర్కొన్న పెను సవాలు విదేశీ దండయాత్రల నుండి, తరువాత వారి సుదీర్ఘ పాలన నుండి. ఆ సమయంలో ఎన్నో హిందూ దేవాలయాలు ధ్వంసం అయ్యాయి. హంపి అవశేషాలు దానికి

నిలువెత్తు సాక్ష్యం. ఛత్రపతి శివాజీ లాంటివారు ఎదురొడ్డి నిలిచారు. అదృష్టవశాత్తు దక్షిణ భారతం అంతగా దెబ్బతినలేదు. భౌతికమైన దాడులు ఎదుర్కోలేక చాలమంది ఇస్లాంమతం స్వీకరించారు. దీని పర్యవసానమే పాకిస్తాన్ ఆవిర్భావం.

తరువాత ఆంగ్లేయుల పాలన. అన్యమత ప్రచారాలు, మతమార్పిడులు. ఆంగ్లభాష ప్రాచుర్యంతో దెబ్బతిన్న సంస్కృత భాష, మన సంస్కృతీ సంప్రదాయాలు, విద్యావిధానం, ఆత్మాభిమానం – వీటి నుండి ఆంగ్లేయులు నిష్క్రమించినా ఇంకా తేరుకోలేకపోతున్నాం. అయితే ఇదే కాలంలో శ్రీరామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, బాలగంగాధర తిలక్ లాంటి మహనీయులు హిందూమత వైశిష్ట్యాన్ని దేశవిదేశాలలో చాటి మన మతాన్ని కాపాడారు.

చరిత్రలో పూర్వం మనం ఒక సమయంలో బౌద్ధంలాంటి స్వదేశీ దాడులెదుర్కొన్నాం, తరువాత విదేశీదాడుల నెదుర్కొన్నాం. ఇప్పుడు మనం ఒకే సమయంలో స్వదేశీయ విదేశీయ దాడుల రెంటినీ ఎదుర్కొంటున్నాం. ఇక హిందూమతం ఎంతోకాలం ఉండదేమో అనే భయభ్రాంతులకు కూడా ఆలోచనా పరులు లోనవుతున్నారు. ఈ విపత్కర పరిస్థితిపై అత్యధికులుగానున్న హిందూ నాయకులే ఉదాసీన వైఖరి నవలంభించడం బాధాకరం. దానికి ఒకేఒక్క కారణం – హిందూమతాన్ని, దాని మత గురువులను కించపరిచి అల్పసంఖ్యాక వర్గాలను తద్వార సంతోషపరచి ఓట్లు దండుకొని అధికారంలో కొనసాగాలనే తపన.

ప్రస్తుత దాడులు ఎంతో మేధాశక్తితో, చాకచక్యంతో, అదృశ్యంగా, చాపక్రింద నీరులా జరిగిపోతున్నాయి. విదేశీయ ధనం, వ్యాపారదృక్పథం, లౌకికవిధానం పేరుతో రాజకీయలబ్ధి, హిందువుల ఉదాసీనత, ఆత్మన్యూనతా భావం ముఖ్యంగా దీనికి కారణాలు.

కొన్ని విదేశీయ శక్తులు తెలివిగా, ప్రణాళికాబద్ధంగా వందలాది కోట్ల రూపాయలతో కొన్ని కులాలలో ఉన్న బీదరికాన్ని ఆసరాగా తీసుకుని వారి మతం మారుస్తున్నారు. పేదవారికి సామాజిక న్యాయం చేయడం ద్వారా ఈ కార్యకలాపాలని అడ్డుకొనే స్వామి లక్ష్మణానంద సరస్వతిలాంటి వారిని

ఒరిస్సాలో హత్య చెయ్యడం కూడా జరిగింది. మానవులందరూ పాపులేనని, ఇక వారి మతమే స్వర్గధామానికి ఒకే ఒక మార్గమని విశేష ప్రచారం అన్ని మాధ్యమాల ద్వారా కోట్లాది రూపాయల విదేశీయ ద్రవ్యంతో చేస్తుండడం ఒక ఎత్తు. డబ్బు ఆశ చూపి హిందువుల చేతే హిందూమతం ఒక నికృష్టమైన మతంగా చిత్రీకరిస్తూ, హిందూ పురాణ పురుషులను, సాధ్వీమణులను వక్రీకరిస్తూ, రచనలను వెలయింప చెయ్యడం మరొక ఎత్తు.

## 8. భారతీయ చింతనపై వివక్ష

ప్రభుత్వ సహకారం ద్వారా మదర్సాలలో మహమ్మదీయులు అరబ్బీ భాష, ఖురాను నేర్చుకుంటున్నారు. వారికి వారి మతం గురించి తెలుసుకొనే వెసులుబాటు ప్రభుత్వమే కల్పిస్తూంది. క్రైస్తవులకు ప్రతి ఆదివారం చర్చికి వెళ్ళి బైబిలు చదవడం వారి జీవన విధానంలో ఒక ప్రధాన విషయం. ఇలా వ్యవస్థీకృత మతాలలో నున్న మతబోధ హిందువులకి లేదు. విద్యావిధానంలో హిందూ మతానికి చోటు లేదు. అతి దయనీయ పరిస్థితులలో వేద పాఠశాలలను హిందూ సమాజం, సంస్థలు నడుపుకుంటున్నాయి. వాటికి ప్రభుత్వ ధన సహాయం లేదు. అలాంటి ధన సహాయాన్ని వేదపాఠశాలలకు ఇవ్వడం లౌకిక విధానానికి వ్యతిరేకం. మహాపాపం! మన విద్యా విధానంలో భారతీయ సంస్కృతికి లౌకిక విధానం ముసుగులో అసలు చోటు లేకుండా చెయ్యడం దురదృష్టం. హిందూ నాయకుల ఉదాసీనతకిది పరాకాష్ఠ.

దీనికి తోడు ప్రపంచీకరణ పుణ్యమా అంటూ పాశ్చాత్య సంస్కృతీ సంప్రదాయాల దాడి గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. అర్ధనగ్న నృత్యాలు, మాదకద్రవ్యాలూ, అశ్లీల సంగీతాలు ఒకటేమిటి ఇలాంటి కార్యక్రమాల నెన్నింటిలోనో సాయంత్రం అయ్యేసరికి యువత మునిగి తేలుతూంది. చలనచిత్ర నిర్మాతలు కూడా ధనాశలో ఇదే నికృష్ట సంస్కృతిని ప్రదర్శిస్తున్నారు. హిందూమత ఔన్నత్యాన్ని, ఉజ్జీవింపజేసే సారస్వతాన్ని, ఒకప్పుడు పాశ్చాత్యులే అసూయపడిన మన పవిత్ర కుటుంబ వ్యవస్థని హిందూ యువత నిర్లక్ష్యం చేస్తున్నారు.

అయితే హిందూయువత మీద పూర్తి విశ్వాసం ఉంది. వారి కుశాగ్ర

బుద్ధి దేశవిదేశాలలో వ్యాపించింది. విద్యావిధాన లోపం వల్లే వారు మన సంస్కృతికి దూరం అవుతున్నారు. వారికి మనదైన ఉత్తేజకరమైన తాత్త్విక చింతనను సరళమైన భాషలో అందించకపోవడం వల్లే వారిలో మన సంస్కృతీ సాంప్రదాయాల మీద ఉదాసీనత పుట్టిందనుకోవడంలో తప్పులేదు. భారతీయ తాత్త్విక సారస్వతంలో ఉపనిషత్తులు జ్ఞానదీపాలు. అవి బోధించేది ఉదాత్తచింతన, సామాన్య జీవనం (*high thinking and simple living*). అదే ఇప్పుడు మన హిందూ యువతకు కావలసింది. వాటిలోని తాత్త్విక చింతనని మన యువతకందిస్తే వారికున్న ప్రతిభా పాటవాలను సక్రమ మార్గంలో నడిపించి ఉజ్జీవిస్తారనే అభిప్రాయమే ఈ పుస్తకానికి రూపకల్పన నిచ్చింది.

## 9. సరళమైన భాషలో మౌలిక విషయాలు

అయితే ఈ ఉపనిషత్తులన్నీ సంస్కృత భాషలో ఉండడం, దేశ భాషలలో వ్యాఖ్యానాలున్నా అవి సాంకేతిక పదాలతో పండితులకు మాత్రమే పరిమితం కావడం జరిగింది. అలా కాకుండ ఆధునిక యువతకి ఇతరులకీ కూడా ఉపనిషత్తులంటే ఏమిటి? అవి ఏ విషయాల మీద దృష్టి సారించాయి? ఆనాటి జీవన విధానం ఎలాంటిది? సృష్టి రహస్యంలాంటి జటిలమైన శాస్త్ర విషయాలమీద మహర్షులు ఎలా వ్యాఖ్యానించారు? ఆశ్రమ ధర్మాలంటే ఏమిటి? వాటి ఉత్కృష్టత ఏమిటి? సమకాలీన సమాజానికి వాటి అవసరం ఏమిటి ? అనే విషయాలను సరళమైన భాషలో తెలపడమే ఈ పుస్తకం ఉద్దేశ్యం. ఆదిశంకరులు వ్యాఖ్యానించిన పది ఉపనిషత్తులను చిన్నచిన్న పుస్తకాలలో ఈ పుస్తకమాలలో సంగ్రహంగా వివరించడం జరిగింది. అయితే ఈ పుస్తకం ఉపనిషత్తుల మీద సమగ్రమైన గ్రంథం మాత్రం కాదు. సంక్షిప్తంగా మౌలిక విషయ వివరణ చేయడం జరిగింది. ప్రాథమిక స్థాయిలో గహనమైన విషయాలను చర్చించడం వల్ల విషయం మీద శ్రద్ధ లోపిస్తుంది గనుక అలాంటి విషయాలను ఇందులో చర్చించలేదు. ఆధునిక కాలానికి అంతగా అన్వయించని కర్మకాండకి సంబంధించిన విషయాలను విడచిపెట్టడం జరిగింది. ఈ పుస్తకం పండితులను దృష్టిలో పెట్టుకొని వ్రాసింది కాదు. ఒకవిధంగా చూస్తే, ఈ పుస్తకం, ఉపనిషత్తుల మీద ప్రాథమిక అవగాహన కలిగించి, మరింత

అవగాహన కలగడానికి ఇంకా వివరణాత్మక గ్రంథాలను చదవాలనే జిజ్ఞాస, ప్రేరణ కలుగచేయడానికి ఉద్దేశించబడింది. ముందుగా హిందూమతం గురించి భారతీయ తత్త్వశాస్త్రం గురించి చిన్న ఉపోద్ఘాతం కూడ ఇవ్వడం జరిగింది.

ఉపనిషత్తులు లౌకిక సుఖాలను పరిత్యజించి వైరాగ్యంతో ఆధ్యాత్మిక జీవితాన్ని గడపాలని బోధిస్తాయనుకోవడం తప్పు. అవి గృహస్థజీవితాన్ని ప్రోత్సహించి దాన్ని అర్థవంతం ఫలవంతం చెయ్యడానికే ప్రయత్నించాయి. ఏ సుఖాలనూ పరిత్యజించమని చెప్పలేదు. ఏవైతే మొదట సుఖంగా కనిపించి తరువాత దుఃఖంగా మారుతాయో వాటిని మాత్రమే వదలమని చెప్తాయి. "జీవిత ధ్యేయం అమృతత్వం" అని ఒక ఉదాత్తమైన ఆదర్శాన్ని మన ముందుంచిన అమూల్య సాహిత్యం గనుక ఈ పుస్తకం మీముందుంచు తున్నాను. ఈ పుస్తకం చదివి ఉపనిషత్తుల మీద ప్రాథమిక అవగాహనను పొంది, మన అమూల్యమైన సారస్వతాన్ని ఇంకా ఇంకా అధ్యయనం చేసే స్ఫూర్తిని పొందుతారని, తద్వారా జీవితానికి పరిపూర్ణత చేకూర్చుకుంటారనే ఆశతో ఈ చిన్ని ప్రయత్నం చేయడం జరిగింది. పాఠకులు ఈ విషయాన్ని గ్రహించగలరు.

## 10. ధన్యవాదములు

డా॥ రేమెళ్ళ అవధానులుగారు ప్రసిద్ధ వేదపండితులు. సంస్కృతంలోను జ్యోతిశ్శాస్త్రంలోనూ డాక్టరేట్లు పొందారు. అణువిజ్ఞాన శాస్త్రంలో మాస్టర్సు పట్టాతో బాటు కంప్యూటరు విజ్ఞానంలో నలభై ఏండ్ల అనుభవంగలవారు. ఆయన ప్రవృత్తి విజ్ఞానశాస్త్రంతో వేదవాఙ్మయాన్ని సముచ్చయంచేసి, ఆధునిక శాస్త్రసాంకేతిక యుగానికి వేదవాఙ్మయాన్ని అన్వయించి చెప్పడమే. ఈ ఉద్యమంలో భాగంగా వారు వేదగణితాన్ని అద్భుతంగా టీవీలో విద్యార్థులకు ఇతర జిజ్ఞాసువులకు పరిచయం చేసి ప్రేక్షకుల ప్రశంసలతో బాటు ప్రథమ ఉత్తమ విద్యావిషయక టీ.వీ. చిత్రంగా బంగారు నంది బహుమానం కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంనుండి అందుకున్నారు.

వారిచ్చిన ప్రోత్సాహంతోనే, సూచనలతోనే ఈ పుస్తకం రూపుదిద్దుకుంది. వారు ఈ పుస్తకానికి సంపాదకత్వం వహించి, పీఠిక వ్రాసి, శ్రీ వేదభారతి తరపున దీనిని ప్రచురించడానికి అంగీకరించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. వారికి నా ధన్యవాదములు.

ఈ గ్రంథమును పద్మశ్రీ ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు గారు తమ ప్రమోదము అను శీర్షికతో ఆశీర్వదించినారు. వారికి నా నమోవాకాలు.

ఈ పుస్తకం ఒక రూపుదిద్దుకోవడానికి నా కుమారుడు చి॥ సంజీవ్ ఇచ్చిన సహకారం మరువలేనిది. నా మేనల్లుడు చి॥ఎమ్.రఘోత్తమ్ ఓపికతో ప్రూఫులు దిద్ది సహకరించాడు. వారిద్దరికి నా ఆశీస్సులు.

నా భార్య శ్రీమతి సృజనకుమారి, చెల్లెలు శ్రీమతి పద్మిని, ఈ పుస్తక రచన సమయంలో నాకు ఏ లోటూ లేకుండా అనుకూల వాతావరణాన్ని కల్పించి సహకరించారు. వారికి ధన్యవాదములు.

సుందరమైన ముఖచిత్రాన్ని రూపొందించిన శ్రీ కె.వి. భీమారావుగారికి, ఈ పుస్తకాన్ని చక్కగా డి.టి.పి. చేసిన శ్రీమతి దండెల పద్మగారికి, సర్వాంగ సుందరంగా అచ్చువేసిన *M/s. Samhita Graphics* యాజమాన్యానికి, సిబ్బందికి ధన్యవాదములు.

**కళానిధి సత్యనారాయణ మూర్తి**
రచయిత